ఒకరి ఆత్మహత్య

కాసిపేట, జనవరి 23 : కాసిపేట మండలంలోని పెద్దనపల్లి సోమగూడెం కొత్త కాలనీకి చెందిన ఇలా సాగరం ఆశాలు(55) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... ఇలా సాగరం ఆశా షుగర్ వ్యాధి, తిమ్మిర్లు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది తన ఇంట్లోనే పైపుకు చున్నీతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే బెల్లంపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యుడు పరిశీలించి మరణించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఇలాసాగరం ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నిందితుల అరెస్ట్

మంచిర్యాల టౌన్(దండేపల్లి), జనవరి23: దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సొసైటీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ఇరు వర్గాల మధ్య పంచాయతీ గొడవలో నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ నరేందర్ తెలిపారు.దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు..వెల్గనూర్‌కు చెందిన చుంచు లక్ష్మీనారాయణ కూతురు తిరుమల వివాహం 2011లో దోనూర్‌కు చెందిన ముత్యం కమలాకర్‌తో జరిగింది. కమలాకర్‌కు సింగరేణి ఉద్యోగం వచ్చింది. కొద్ది రోజుల తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో తిరుమల తల్లి గారింటి వద్ద ఉంటుంది.ఈ విషయంలో బుధవారం ఇరు కుటుంబాల మధ్య పంచాయతీ నిర్వహించారు.కమలాకర్ తన భార్యను కాపురానికి తీసుకుపోవడానికి ఒప్పుకోలేదు. దీంతో పంచాయతీ మరో 10 రోజులకు వాయిదా వేశారు. దీంతో కోపోద్రిక్తులైన లక్ష్మీనారాయణ నిందితుల ప్రోద్బలంతో చుంచు జగదీశ్, రాకేశ్, కన్నూరి తేజ, దహగామ లక్ష్మీనారాయణ, పైడిపెల్లి రాజ్‌కుమార్ కలిసి ముత్యం కమలాకర్ అతని కుటుంబ సభ్యులు, పెద్ద మనుషులైన కమలాకర్, ముత్యం వెంకటస్వామి, లక్కెరసు గణేశ్, బిల్లకురి శంకరయ్యను అడ్డగించి కర్రలు, రాళ్లతో కొట్టి గాయపరిచారు. పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో నిందితులు గురువారం వెల్గనూర్ నుంచి ముత్యంపేట మీదుగా మంచిర్యాలకు వెళ్తుండగా చుంచు జగదీశ్, రాకేశ్, తేజను రాజ్‌కుమార్,లక్ష్మీనారాయణను ముత్యంపేట వద్ద పట్టుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను గుర్తించి, పట్టుకొని విచారణ జరిపి గొడవలో వారు కూడా పాల్గొన్నట్లయితే రిమాండుకు తరలిస్తామని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఉదయ్‌కిరణ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

WANTED

★అర్జెంట్‌గా మూతపడ్డ సర్ సిల్క్ కంపెనీకి వాచ్‌మెన్లు మరియు సూపర్ వైజర్స్ మరియు ఫ్యాక్టరీ ఇన్‌చార్జ్‌లు కావలెను. సిర్పూర్ పేపర్ మిల్ ప్రక్కన సర్ సిల్క్ కంపెనీ ఖాఫుజ్ నగర్ 12 గంటల డ్యూటీ జీతం 8000/- ఉచిత గృహ వసతి కుటుంబంతో ఉండవలెను. సంప్రదించండి: 9440050036, 7569783139, 9000711050.
NT-329004

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

కవ్వాల్‌లో ఎఫ్‌సీఆర్‌ఐ విద్యార్థుల సందర్శన

జన్నారం, జనవరి 23 :కవ్వాల్ అడవుల్లోని జన్నారం రేంజ్ పరిధిలోని గోండుగూడ బేస్ క్యాంప్, బైసన్ కుంటప్రాంతాల్లో హైదరాబాద్‌కు చెందిన ఫారెస్ట్ రిసెర్చ్ కళాశాలకు చెందిన 54 మంది విద్యార్థులు సందర్శించినట్లు ఎఫ్ఆర్వో సుష్మా గురువారం తెలిపారు. వారికి కవ్వాల్ అడవిలో నీటి కుంటలు ఏర్పాటు, గడ్డి క్షేత్రాల పెంపకం, వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు చేపడుతున్న పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

తాండూర్‌లో రక్తదాన శిబిరం

రక్తదాతలతో సీఐ కుమారస్వామి, విద్యాభారతి కరస్పాండెంట్ శరత్‌కుమార్, పట్టి వెంకటకృష్ణ

తాండూర్, జనవరి 23 : మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి 'పరాక్రమ దివస్' పురస్కరించుకొని తాండూర్‌కు చెందిన యువకుడు ఏమూర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తాండూర్ సీఐ కే కుమారస్వామి, విద్యాభారతి విద్యా సంస్థల డైరెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి సురభి శరత్‌కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో 101 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఎంసీ మెంబర్‌లు అభినవ సంతోష్‌కుమార్, కాసర్ల శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్, సూపర్‌వైజర్ మధవి, రామగోని మహీదర్‌గౌడ్, సుధీర్‌గౌడ్, కేశెట్టి విజయ్, మామిగి విష్ణుశ్, రాచర్ల సంతోష్, ఉప్పుట్ల దుర్గచరణ్, సతీశ్, శంకర్, శ్రావణ్, విశ్వనాథ్, జనార్దన్, యువకులు, రక్తదాతలు, తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

- తాండూర్ మండల నేతకాని సంఘం నాయకులు

మాట్లాడుతున్న నేతకాని సంఘం నాయకులు

తాండూర్, జనవరి 23 : నేతకాని కుల సంఘం తాండూర్ మండల అధ్యక్షుడు గోర్లపల్లి విజయ్‌ని ఈ నెల 19న కులం పేరుతో దూషించిన కాసిపేట గ్రామానికి చెందిన సాత నాగరాజు పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని బేషరతుగా అరెస్ట్ చేయాలని నేతకాని సంఘం తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి దాగం పాపయ్య, గౌరవ అధ్యక్షుడు జాడి పోషం, కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తాండూర్ ప్రెస్ క్లబ్‌లో నేతకాని కుల సంఘం నాయకులతో కలిసి వారు విలేకరుల సమావేశం మాట్లాడారు. ఈ సమావేశంలో తాండూర్ మండల నేతకాని సంఘం నాయకుడు గొర్లపల్లి వెంకటేశ్, మాజీ మండల అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, కార్యదర్శులు గోమాస తిరుపతి, దుర్గం గంగారాం, నాయకులు దుర్గం రవీందర్, గట్టు సత్తయ్య, గందం పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా అట్టపల్లి శ్రీనివాస్

కాసిపేట, జనవరి 23 : కాసిపేట మండల కేంద్రంలో గురువారం కాసిపేట మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడి ఎన్నికల్లో అట్టపల్లి శ్రీనివాస్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనవరి 26న దేవాపూర్ సల్పాలవాగు రామాలయం సమీపంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఇంగు నారాయణ పటేల్, సిద్ధం తిరుపతి పటేల్, భారతాని సతీశ్ పటేల్, చింతల భీమయ్య పటేల్, సూరం కిషన్ పటేల్, మున్నూరుకాపు సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

దవాఖాన నిర్మాణానికి స్థల పరిశీలన

కన్నెపల్లి, జనవరి 23 : కన్నెపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ గురువారం పరిశీలించారు. గతేడాది కన్నెపల్లి నుంచి బోగట్టా గ్రామానికి వెళ్లే దారి పక్కన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడంతో గతేడాది అక్టోబర్ 3న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా వైద్యాధికారులతో కలిసి భూమి పూజ సైతం చేశారు. అభ్యంతరాలు రావడంతో పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కోసం ప్రభుత్వ స్థలాన్ని డీఎంహెచ్‌వో, డీవైడీఈఎంవో పరిశీలించారు.

'మాలల జోలికి వస్తేఊరుకోం'

చెన్నూర్, జనవరి 23: మాలల జోలికి వస్తే ఊరుకోబోమని మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధూకర్ అన్నారు. చెన్నూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ గురించి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. దళితుల మధ్య చిచ్చు పెట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కాపురపు నవీన్, మల్లన్న, రవికుమార్, తిరుపతి, శంకర్, భారతి, వెంకటస్వామి, కమలాకర్, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది జైలు

మంచిర్యాల అర్బన్, జనవరి 23: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్ ఏరియాలో 2019 ఆగస్టు 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు ఏడాది పాటు సాధారణ జైలు శిక్షను విధిస్తూ గురువారం జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్‌క్లాస్ జూడిషియల్ మెజిస్ట్రేట్ కే.నిరోష తీర్పును ఇచ్చినట్లు మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం బీజోన్‌కు చెందిన వెలగపూడి శివరామకృష్ణ (60) తన మనవరాలు నివేదితను మంచిర్యాల రైల్వే స్టేషన్ నుంచి బైక్‌పై ఎక్కించుకొని తీసుకువెళ్తుండగా రాత్రి 10.30 గంటల సమయంలో శ్రీనివాస గార్డెన్ వద్ద రహదారిపై ఎదురుగా వస్తున్న ట్యాంకర్ లారీ ఢీకొనడంతో శివరామకృష్ణ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నివేదితకు స్వల్పగాయాలైనాయి. లారీ డ్రైవర్ పై నివేదిత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని వెస్ట్ బెంగాల్‌కు చెందిన లారీ డ్రైవర్ సంజయ్ సర్కార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సాక్ష్యాధారాలతో కోర్టులో విచారణ జరుగగా నేరం రుజువైన కారణంగా సంజయ్‌సర్కార్‌కు ఏడాది పాటు జైలు శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు సీఐ తెలిపారు.

బీజేపీ నాయకుడి ఇంట్లో చోరీ

మంచిర్యాలటౌన్ (దండేపల్లి), జనవరి 23: మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన జిల్లా బీజేపీ నాయకులు మోటపలుకుల గురువయ్య ఇంట్లో చోరీ జరిగింది. గురువయ్యకు మండలంలోని ముత్యంపేటతో పాటు లక్షెట్టిపేటలో కూడా సొంతిండ్లున్నాయి. ఈ నెల 17న ఇంట్లో శుభకార్యం ఉండడంతో ముత్యంపేటకు వచ్చి లక్షెట్టిపేటకు వెళ్లారు. గురువాం ఉదయం ముత్యంపేటలోని ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని పని మనిషి ఫోన్ చేశాడు. ఇంటికి వచ్చి చూడగా రూ.50 వేల నగదు, 24 గ్రాముల డైమండ్ నెక్లెస్ చోరీకి గురైంది. దండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

చింతలమానేపల్లి, జనవరి 23 : మండలంలోని లంబడిహెట్టి, రణవెల్లి గ్రామాల్లోని గురువారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ రవి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 60 లీటర్ల నాటుసారా, 30 కిలోల బెల్లం, 10 కిలోల పటికని స్వాధీన పరుచుకుని 4000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 6 గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం చింతలమానేపల్లి తహసీల్దార్ మునావర్ షరీఫ్ ఎదుట 8 మందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు పీ.లోభానంద్, సురేశ్, పీ. రాజేశ్వర్,సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందిస్తాం

● కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

కెరమెరి : కొటారి గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

రామకృష్ణాపూర్‌లో మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

కెరమెరి, జనవరి 23: రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం కెరమెరి మండలంలోని కొఠారి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డీపీవో భిక్షపతి గౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరోసారి ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అమ్జద్ పాషా, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పాత బెల్లంపల్లిలో పాల్గొన్న కలెక్టర్

బెల్లంపల్లి, జనవరి 23 : మండలంలోని పాతబెల్లంపల్లి, ఆకెనపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామ సభల్లో మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో మహేందర్, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, జనవరి 23: క్యాతనపల్లి మున్సిపాలిటీలో 9వ వార్డులో జరిగిన వార్డు సభను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల తహసీల్దార్ సతీశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ జీ రాజు, అగ్రికల్చర్ ఏవో 9వ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి, వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ ప్రత్యేక అధికారి ఎవరు ?

-రావల్లి గ్రామసభలో గ్రామస్తుడి ప్రశ్న

హాజీపూర్, జనవరి 23 : గ్రామ పత్యేక అధికారి ఎవరు...? నాకెప్పుడు కనిపించలేదు ? రాపల్లి గ్రామ సభలో ఉట్నూరి మల్లేశ్ అధికారులను అడిగారు. గ్రామ ప్రత్యేక అధికారి, మండల పశువైద్యాధికారి శాంతి రేఖ మాట్లాడుతూ 'గ్రామానికి నేను చాలాసార్లు వచ్చాను. మీరు నన్ను చూడకపోతే నేను ఏం చేయాలి' అని బదులిచ్చారు. అనంతరం జాబితాను చదివి గ్రామ సభను ముగించారు. గుడిపేటలో జరిగిన గ్రామ సభలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్‌పాండే పాల్గొని నాలుగు సంక్షేమ పథకాలపై వివరించారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ అభయ హస్తం, రైతు భరోసాకు సంబంధించి లిస్టులో పేరు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



రెబ్బెన : నవేగాం గ్రామంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

ఎల్లూరులో ప్రశ్నించిన గ్రామస్తులు

పెంచికల్ పేట్, జనవరి 23 : మండలంలోని ఎల్లూరు, చెడువాయి, పెంచికల్ పేట్, ఎల్కపల్లి గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. ఎల్లూరు గ్రామంలో భూమి, ఆస్తులు లేని వారి పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో రాలేదని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. అర్హులందరికీ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్, ఎంఈవో రమేశ్‌బాబు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ సురేశ్, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

నవేగాంలో అధికారుల నిలదీత..

రెబ్బెన, జనవరి 23: రెబ్బెన మండలంలోని నవేగాం, రాంపూర్, ఖైర్‌గూడ, కొండపల్లి, తుంగెడ, తక్కలపల్లి, రాజారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు ఎందుకు రాలేదని అధికారులను నవేగాం గ్రామస్తులు నిలదీశారు. ఖైర్‌గూడ, కొండపల్లి, తుంగెడ, తక్కలపల్లి, రాజారం, రాంపూర్ గ్రామాల్లోనూ గ్రామస్తులు మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు.

ఆర్టిజన్లను పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు

ఆసిఫాబాద్‌లో ధర్నా నిర్వహిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 23: విద్యుత్ సంస్థలో ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకపోవడం శోచనీయమని టీవీఏ జేఏసీ జిల్లా చైర్మన్ మారుతి అన్నారు. సంస్థలో ఉద్యోగులందరికీ వేతన అమలులో ఒకే విధమైన రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసిఫాబాద్‌లో జిల్లా విద్యుత్ కార్యాలయం ఎదుట చేపడుతున్న రిలే దీక్షలు గురువారానికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నసీరుద్దీన్, కో కన్వీనర్ దేవేందర్, కోశాధికారి ఏకాంబరం, నాయకులు, కార్మికులున్నారు.

రిలే దీక్షలకు మద్దతు..

మంచిర్యాలటౌన్, జనవరి 23: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగోరోజుకు చేరుకున్నాయి. మంచిర్యాలలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ఆర్టిజన్లు చేస్తున్న రిలే దీక్షలో 35 మంది ఆర్టిజన్ కార్మికులు రిలే దీక్షలో కూర్చున్నారు. వీరికి విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు, టీవీఏసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వరరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రకాశ్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీవీఏసీ జేఏసీ చైర్మన్ పీ తిరుపతి, కోకన్వీనర్ తోట నగేశ్, కార్మికులున్నారు .

మంచిర్యాలలో ఆర్టిజన్‌ల దీక్షకు మద్దతు పలుకుతున్న సీఐటీయు, ఎస్సీఎస్టీ సంఘాల నాయకులు

పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలి

నస్పూర్, జనవరి 23 : జిల్లాలోని రెండు దశల్లో ఎంపిక చేసిన 25 పీఎం శ్రీ పాఠశాలల్లో సమగ్ర శిక్ష కింద అందజేస్తున్న వివిధ రకాల కార్యక్రమాల కోసం కేటాయించబడ్డ నిధులను సక్రమంగా వినియోగించాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా సైన్స్ కేంద్రంలో పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈలు, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, చౌదరి, సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు హనుమాండ్లు, గిరిధర్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులున్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

కాసిపేట, జనవరి 23 : విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి పేర్కొన్నారు. గురువారం కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసిపేట మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ విషయానుగుణంగా బోధనోపకరణాలు ఉపయోగించి విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని, బడిబయట పిల్లలను గుర్తించి వారిని ఆయా తరగతులలో చేర్చుకొని విలేజ్ ఎడ్యూకేషన్ రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు సవరించాలని సూచించారు. ప్రతినెల నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతిని, విద్యార్థుల హాజరుపై చర్చించాలని సూచించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం మామిడిపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడీలు జనరేట్ చేయాలని, విద్యార్థులకు సంబంధించిన అన్ని పరీక్షల మార్కులను ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి బి.లస్మయ్య, రిసోర్స్ పర్సన్‌లు కిరణ్ కుమార్, శారదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

రెబ్బెనలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సీసీసీ నస్పూర్ /తాండూర్/ వాంకిడి/రెబ్బెన/కాగజ్‌నగర్ రూరల్/చింతలమానేపల్లి, జనవరి 23: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం నస్పూర్‌లోని నర్సయ్య భవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాండూర్‌లోని సేవాజ్యోతి శరణాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వాంకిడిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. రెబ్బెనలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగజ్‌నగర్‌లో స్థానిక సీనియర్ సిటిజన్ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చింతలమానేపల్లి మండలంలోని రవీంద్రనగర్-1,2 గ్రామాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. భీమారం మండలంలోని నర్సింగాపూర్‌లో జడ్పీ పాఠశాలలో నేతాజీ జయంతిని నిర్వహించారు. వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సిర్పూర్(యూ), జనవరి 23 : మైనర్లు వాహనాలు నడిపి, ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగల్చవద్దని ఆసరా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు దావునే ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి జాదవ్ శ్రావణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో యువతీ యువకులకు రోడు భద్రతపై అవగాహన కల్పించారు. జిల్లాలో యేటా 800 పైగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ఆదిలాబాద్ సిబ్బంది సురేశ్, మజిద్, పీడీ ధర్మారావు తదితరులు

పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా నిరసన

కరపత్రాలను ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న నాయకులు

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 23: రామగుండంలో ఏర్పాటు చేస్తున్న రెండవ యూనిట్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని పలువురు నాయకులు గురువారం మంచిర్యాలలో కరపత్రాలు పంచిపెట్టారు. ఇప్పటికే మంచిర్యాల చుట్టు పక్కల కాలుష్యభరితమైందని, గాలి కాలుష్యం అంచనాలకు మించి నమోదవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మంచిర్యాలలో సిమెంట్ పరిశ్రమ, సిరామిక్ పరిశ్రమలు, జైపూర్ పవర్ ప్లాంట్, రామగుండం పవర్ ప్లాంట్, బసంత్ నగర్, దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలు, ఓపెన్ కాస్టులు ఉండడంతో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు కాలుష్యంగా మారాయన్నారు. మిలియన్ల బొగ్గు నిక్షేపాలు వెలికి తీసినా, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగడం లేదని తెలిపారు. ధర్మల్ పవర్ నుంచి సోలార్ పవర్‌కు మారితేనే పర్యావరణానికి రక్షణ అనారు. కార్యక్రమంలో దహెగాం ఉమా మహేశ్వర్, కే మల్లయ్య, తుల మధుసూదన్, ప్రదీప్, రాధేశ్యాం తదితరులున్నారు.

భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి